వృత్తిపరమైన విభజన

ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో 2.4 శాతం కలిగి ఉన్న భారత్ జనాభాలో 16.85 శాతం కలిగి ఉంది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలలో భారత్ రెండవ స్థానం ఆక్రమించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల జనాభాలో భారత్ జనాభా 19.96 శాతంగా ఉంటుందని అంచనా. 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 1027.1 మిలియన్లు, సగటు సాంవత్సరిక వృద్ధి రేటు 1.93

భారతదేశంలో 1921కి పూర్వం జననాల రేటు 45.8 నుంచి 49.2 మధ్య ఉండగా మరణాల రేటు 44.4 నుంచి 48.6 మధ్య ఉన్నందు వలన జనాభా వృద్ధి రేటు అతి తక్కువగా ఉంది. అయితే 1921 నుంచి మరణాల రేటు గణనీయంగా తగ్గుతూ 2000 నాటికి 8.5కు చేరింది. అయితే జననాల రేటు కూడా తగ్గింది కాని మరణాల రేటు మాదిరి వేగంగా కాక మెల్లగా తగ్గుతూ 2000 నాటికి 25.8కి తగ్గింది. ఈ స్థితి జానాభా విస్ఫోటనానికి దారి తీసింది.

కొన్ని ముఖ్య రాష్ట్రాల జనన, మరణాల రేట్లను పరిశీలిస్తే కేరళలో జనన, మరణాల రేట్లు అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగాను, సగటు స్త్రీ వివాహ వయస్సు ఎక్కువగా ఉంది. అధిక జననాల రేటు కూడా తగ్గింది కాని మరణాల రేటు మాదిరి వేగంగా కాక మెల్లగా తగ్గుతూ 2000 నాటికి 25.8కి తగ్గింది. ఈ స్థితి జనాభా విస్ఫోటనానికి దారి తీసింది.

కొన్ని ముఖ్య రాష్ట్రాల జనన, మరణాల రేట్లను పరిశీలిస్తే కేరళలో జనన, మరణాల రేట్లు అన్ని రాష్ట్రాల కన్నా తక్కువగాను, సగటు స్త్రీ వివాహ వయస్సు ఎక్కువగా ఉంది. అధిక జననాల రేటు (32.8) కలిగిన రాష్ట్రం ఉత్తరప్రదేశ్, అధిక మరణాల రేటు (10.7) కలిగిన రాష్ట్రం ఒరిస్సా, అధిక బాల్య మరణాల రేటు (97) కలిగిన రాష్ట్రం ఒరిస్సా కాగా అత్యల్ప సగటు స్త్రీ వివాహ వయస్సు కలిగిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మరణాల రేటు ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలలో 10 కన్నా తక్కువ. ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలో స్త్రీ సగటు వివాహ వయస్సు జనాభా విధానంలో నిర్దేశించిన వివాహ వయస్సు (18 సంవత్సరాలు) కన్నా ఎక్కువ.

పట్టణ జనాభా

ఆర్థికాభివృద్ధి నగరీకరణతో ముడిపడి ఉంది. భారతదేశంలో 20వ శతాబ్దం మొదటి 50 సంవత్సరాలల ఆర్థిక స్తబ్దత నెలకొంది. 1901లో 11 శాతంగా ఉన్న పట్టణ జనాభా 2001 నాటికి 27.8 శాతానికి చేరింది. ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో కింది మార్పులు చోటు చేసుకుంటాయి.

1. తలసరి ఆదాయం పెరిగి ప్రజల జీవనస్థాయి పెరుగుతుంది
2. నిరుద్యోగితా రేటు, పరిమాణం తగ్గుతుంది
3. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న జనాభా తగ్గుతుంది

వృత్తివారీ శ్రమ విభజన – ప్రణాళికా కాలం

భారత ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన కృషి ప్రారంభించిన తర్వాత వ్యవసాయరంగంపై ఆధారపడిన శ్రామికులను పారిశ్రామిక, సేవారంగాలకు తరలించే ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రణాళికా కాలంలో వృత్తులవారీ శ్రమవిభజనలో గణనీయమైన మార్పు 1951 నుంచి 1991 వరకు లేదని గణాంకాలు వెల్లడి చేస్తున్నాయి. అందుకు కారణాలు

1. పెరుగుతున్న జనాభాకు వ్యవసాయేతర ఉపాధి సదుపాయాలు లేనందున వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడటం
2. వ్యవసాయ రంగంలో సంభవించిన హరిత విప్లవం దేశంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమై శ్రమ విభజనపై ప్రభావం చూపకపోవడం.
3. పారిశ్రామికీకరణలో మూలధన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం

వృత్తులవారీ విభజనలో గణనీయమైన మార్పు 1991 నుంచి 2001 మధ్యకాలంలో జరిగింది. 1991 తర్వాత మన దేశంలో పరిశ్రమ, సేవారంగాలు విస్తరించాయి. వర్తక వాణిజ్యాలలో వ్యక్తిగత సేవలు గణనీయంగా పెరిగాయి. గృహరంగంలో, చిన్న పరిశ్రమల్లో, గృహ నిర్మాణ రంగంలో పెరుగుదల సంభవించింది. ఈ మార్పుకు కారణం ప్రభుత్వం అవలంబించిన నిర్మాణ, శ్రమ సాంద్రత పద్ధతులు కారణం.

2001 లెక్కల ప్రకారం వృత్తుల వారీ విభజన పరిశీలించినపుడు వ్యవసాయరంగంపై 60.8 శాతం శ్రామిక శక్తి, పారిశ్రామిక రంగంపై 17.1 శాతం, సేవారంగంపై 22.1 శాతం శ్రామిక శక్తి ఆధారపడి ఉంది. వృత్తుల వారీ విభజనలో మార్పు తీసుకురావాలంటే మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా వ్యవసాయేతర రంగాలను అభివృద్ధి పరచాలి.

పట్టిక:1 భారతదేశంలో వివిధ వయోవర్గాలలో జనాభా శాతం

సంవత్సరం	వివిధ వయోవర్గాలు (సం।।రాలలో)		
	0–14	15–60	60 ఆ పైన
1911	38.8	60.2	1.0
1921	39.2	59.6	1.2
1931	38.3	60.2	1.5
1961	41.0	53.3	5.7
1971	41.4	53.4	5.2
1981	39.7	54.1	6.2
1991	36.5	57.1	6.4
2001	35.6	58.1	6.3

పట్టిక : 2 కొన్ని రాష్ట్రాలలో మొత్తం జనాభాలో 0 - 6 వయోవర్గం

రాష్ట్రం	1991	2001
కేరళ	13.19	11.48
తమిళనాడు	13.33	10.98
ఆంధ్రప్రదేశ్	16.49	12.77
కర్ణాటక	16.63	12.94
గుజరాత్	16.48	14.19
మహారాష్ట్ర	17.11	13.63
మేఘాలయ	22.18	19.84
భారత్ సగటు	17.94	15.42